# బంగారు పాప

మందరపు ఉమాలక్ష్మి



ఆఫీసు నుండి వస్తూనే, జోళ్ళు విప్పి, నిస్త్రాణ గా కుర్చీలో కూలబడ్డాడు అనంత్

ఏమండీ! ఈ రోజు ఆఫీసు నుండి త్వరగా వచ్చేసారు అలా సరదాగా బీచ్‌కి వెళ్దామండి అంది కాఫీ కలిపి తీసుకు వస్తూ రేవతి

నాకు తలనొప్పిగా వుంది కాసేపు రెస్టు తీసుకుంటే గాని, ఈ తలనొప్పి తగ్గేట్లు లేదు అన్నాడు కాఫీసిప్ చేస్తూ!

తలనొప్పా! అయితే కాఫీతో ఈ మాత్ర వేసుకోండి అని మాత్ర తెచ్చి అతడికిచ్చింది

"థ్యాంక్యూ రేవతీ! నన్నర్థం చేసుకునే భార్యవి దొరికావు ఈ రోజు నీ కోరిక తీర్చలేక పోతున్నందుకు నన్ను మన్నించు అన్నాడు

'ఛ! ఛ! అవేం మాటలండి మీకు ఒంట్లో బాగులేక పోతే, నాకు షికారుకి వెళ్ళాలనుంటుందేమిటి? మీరొక గంట సేపు రెస్టు తీసుకోండి ఈలోగా వంట పూర్తి చేస్తాను అంది

"అది సరేగాని వచ్చిన దగ్గర నుండి చూస్తున్నాను విజ్జి కనబడదేం? ఆశ్చర్యంగా అడిగాడు

ఆఁ ఎక్కడో ఉంటుంది లెద్దురూ! ఇక్కడున్న నాలుగు ఇళ్ళ వాళ్ళకీ అదేకదా ముద్దు బిడ్డ ఎవరి ఇంట్లోనో ఆడుకుంటూ ఉంటుంది అంది రేవతి తేలిగ్గా

రేవతీ! నీకెన్ని సార్లు చెప్పాను? నేను వచ్చేసరికి విజ్జిని ఎక్కడికీ పంపవద్దని రోజంతా ఆఫీసు పనితో అలిసి పోయి వస్తాను ఇంటికి రావడంతోనే విజ్జి కనబడక పోతే, నాకదో లాగ ఉంటుంది

వస్తుంది లెండి మీగారాల కూతురు ఎక్కడికీ తప్పిపోదు అంది రేవతి వెటకారంగా

నేనేమన్నా అంటే అలా కొట్టి పారేస్తావుగాని, నామాట వినిపించుకోవేం? రేపటి నుండి నేను వచ్చే వేళకి విజ్జిని ఎక్కడికి పంపకు'

'నేను పంపేదేమిటండీ! అదే టింగుటింగుమనుకొని నాలుగిళ్ళలోకి వెళ్ళిపోతుంది అన్నం తినిపించాలన్నా, స్నానం చేయించాలన్న దాన్ని వెతకలేక ఛస్తున్నాను

అది నువ్వు చేసిందే! దాన్ని చిన్నప్పటి నుండి అందరి ఇళ్ళదగ్గర వదిలెయ్యడం అలవాటు చేసావు ఇప్పుడది నిన్ను, నన్ను ఏడిపిస్తుంది

చాల్లెండి మీ మాటలు పసిదానికి నిండా నాలుగేళ్ళు లేవు అది మిమ్మల్ని, నన్ను ఏడిపించడమేమిటి? ఎవరన్నా వింటే నవ్విపోతారు నేను వంట చేసే లోగా అదే తిరిగి వస్తుంది మీరు

# వినాయకా! నీకు వేడి పానకం

వినాయకా నీ చవితి అంటే
ఎవరికీ లెక్క లేదు ఎందుకంటే
ఆ పేరు గల దొంగలు ఎక్కువైనారు

గణేశ్ చతుర్థి అంటాం
ఈసారి నీకు వేడిపానకం
ఇస్తున్నాను దేశంలో
జలకాలుష్యం ఎక్కువైంది

ఇటీవలనే ప్రారంబించాం
గంగా యమునల
పరి శుద్ధ కార్యక్రమం

మద్య తరగతి బక్తుడు
మతి చెడి కూర్చున్నాడు
అసత్యానికి విలువ పెరిగింది
సత్యం పలాయన మంత్రం
చెప్పింది అహింస అవినీతి అంతా చీకటి
వినియోగదారుడు బలహీనుడు
గరిక పత్రి మృణ్మయపాత్ర
ఉండ్రాళ్ళు కుడుములు
మాత్రం సిద్ధంచేశా ఆరగించు

పట్టు పరిశ్రమ మా ఊళ్ళో
రాష్ట్రంలో లోకంలో
అబివృద్ధి చెందింది
అదే సెరికల్చర్ కాదు క్రోకాచింగ్

నేను నీకు 25 పైసలు
గొడుగు పట్టు తాను
అది పాతదే ఇంకా ఉన్నది
క్రొత్తది కొనలేను
రక్షించి మముబ్రోవ
రావయ్యా రావయ్యా
పార్వతీ పుత్ర

చంద్రులు కలి వంద్రులు
ఇంద్రులూ రవీంద్రులు
నవ్వితే మీ నాన్న నడిగి
త్రిశూలం విసురు

బాద్రపదం వచ్చినా
దేశంలో కొన్ని చోట్ల
పట్టలేదు ఇంకా ముసురు
చెరువులు నిండ లేదు
కలువలు కరవైనాయి

– ఎం ఎస్ ఎం

# బంగారు పాప

కాస్సేపు కళ్ళు మూసుకొని పడుకోండి అని వంట ఇంట్లోకి నడిచింది రేవతి

ఒక గంటలో వంట పూర్తి చేసింది

అనంత్‌కి తలనొప్పి తగ్గటంతో లేచి వేడినీళ్ళు స్నానం చేసాడు స్నానం చెయ్యడంతో అలసటమాయమై ఒళ్ళు తేలిగ్గా అయినట్లనిపించింది

ఏమండీ! వంట అయిపోయింది విజ్జీ ఇంకారాలేదు ఎవరింటికి వెళ్ళిందో ఒకసారి చూసి వస్తారూ! అంది రేవతి

తప్పుతుందా నాకు! అని విజ్జికోసం బయలు దేరాడు

డైనింగ్ టేబుల్ మీద అన్నీ అమర్చి బర్త రాకకోసం ఎదురు చూడసాగింది రేవతి

ఒక పావుగంట పోయాక ముఖం వ్రేలాడేసుకొని వచ్చిన బర్తని చూసి ఏమండీ! విజ్జీ ఏదండీ? మీరొక్కరే వచ్చారేం? అంది కంగారుగా!

విజ్జి ఈ నాలుగిళ్ళలోను లేదు

మరి మరి ఎక్కడికి వెళ్ళిందండి గొంతునిండా ఆందోళన నిండగా అంది రేవతి

ఏమో! నాకేం తెలుసు? అసలు దాన్ని అంత బాద్యతా రహితంగా పై వాళ్ళ ఇళ్ళల్లో వదిలెయ్యడం నీది తప్పు

ఇప్పుడు తప్పొప్పులు ఎంచుకు కూర్చుంటే ఫలిత మేమిటి? అసలు విజ్జీ ఏమైందండీ! అంది ఆందోళనగా

నాలుగిళ్ళకు వెళ్ళాను ఎవరి ఇంట్లోనూ లేదు ఎంత సేపూ నీ పని నీదేగాని దాన్ని జాగ్రత్తగా చూసుకోవాలన్న ఆలోచనలేదు అదిప్పుడు ఎటు వెళ్ళి పోయిందో ఏమిటో! అన్నాడు అనంత్ బాదగా

వద్దండీ! అలా అనకండి విజ్జి విజ్జి ఎక్కడికీ పోదు ఇక్కడే ఎక్కడో ఉంటుంది పదండి నేను వస్తాను దాన్ని వెతుకుదాం అంది రేవతి కళ్ళల్లో తిరిగిన కన్నీటిని తుడుచుకుంటూ!

అప్పటికే రాత్రి ఏడు గంటలవడంతో చీకటి బాగా అలముకుంది అనంత్ రేవతి చుట్టు ప్రక్కల వాళ్ళందరి ఇళ్ళకు వెళ్ళి విజ్జి ఉందేమోనని అడిగారు కానీ ఎక్కడా విజ్జి కనిపించక పోవడంతో మతి పోయిన వాళ్ళలాగ ఇంట్లో అడుగు పెట్టారు

విజ్జి కనిపించడం లేదన్న వార్త ఆ చుట్టు ప్రక్కల దావానలంలా వ్యాపించి పోయింది

రేవతికి దుఖం ఆగడం లేదు అనంత్ మతి పోయిన వాడిలాగ కూర్చుండి పోయాడు

చుట్టు ప్రక్కల వాళ్ళంతా అనంత్ ఇంట్లో గుమిగూడారు

విజ్జి బొద్దుగా తెల్లగా మిలమిలలాడే కళ్ళతో దొర బిడ్డలాగుంటుంది అందుకే ఆ చుట్టు ప్రక్కల వాళ్ళంతా విజ్జిని బంగారు పాప అనిపిలిచేవారు

చూడమ్మా! రేవతీ! ఇలా పాపకోసం ఎంతసేపు కూర్చుంటావు కాస్త ఎంగిలిపడమ్మా! అసలే నువ్వు ఒట్టి మనిషివి కూడాకాదు అందొక ఇల్లాలు

నేనేమై పోయినా ఫర్వాలేదు పిన్నిగారూ! నావిజ్జి నా బంగారు తల్లి కనబడాలి ఇంత రాత్రి వరకు ఎక్కడుండి పోయిందో ఏమిటో! దాని ఒంటి మీద ఒక బంగారం గొలుసు చిన్న ఉంగరం కూడా ఉన్నాయి ఆ బంగారాని కాశపడి ఏ దొంగ వెధవైనా దాన్ని ఎత్తుకు పోయాడేమోనని బయంగా వుంది అంది రేవతి ఏడుస్తూ

అమ్మా! చెల్లెమ్మా! నువ్విలా బెంబేలు పడితే లాబం లేదు ఇప్పుడే పోలీసు రిపోర్టు ఇస్తాం మన బంగారు పాప మరొక గంటలో మన ఇంట్లో ఉంటుంది దాని కోసం నువ్వు బెంగ పడి అన్నంతినడం మానెయ్యొద్దు నచ్చజెప్తున్నట్లు అన్నాడు కిషోర్!

వద్దు నాకేమి వద్దు నా పాప నాకు కావాలి ఏడుస్తూ వెక్కిళ్ళ మద్య అంది రేవతి

పదండి అనంత్‌గారూ! పాప ఎక్కడుందో మనమూ వెతుకుదాం అన్నాడు రవివర్మ

రేవతిని మేము చూస్తుంటాం మీరు త్వరగా వెళ్ళి పాపని వెతకండి అంది కిషోర్ బార్య పద్మావతి

నలుగురు మగవాళ్ళూ జట్టుగా విజ్జిని వెతకడానికి బయలుదేరారు

★ ★ ★ ★ ★

రేవతిని ఒక్కదాన్ని వదలి ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు రేవతి చేత అన్నంతినిపించ లేక విసిగి పోయి ఎవరి ఇళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు అమ్మలక్కలు

ఆ ఇంట్లో రేవతి ఒక్కతే శోకదేవతలా ఏడుస్తూ కూర్చుంది పాపని వెతకడానికి వెళ్ళిన అనంత్ కిషోర్ రవివర్మ ఎవ్వరూ తిరిగి రాలేదు

గడియారం తొమ్మిది గంటలు కొట్టడంతో ఉలిక్కిపడి అమ్మో! అప్పుడే తొమ్మిదై పోయింది ఇంత వరకు పాప జాడ తెలియలేదు అసలే ఆకలికి ఆగలేదు ఆ చిన్ని కడుపుకి కాసిన్ని పాలైనా ఎవరు పడతారు అనుకుంది మనసులో

ఎక్కువ సేపు ఏడవడం వల్ల రేవతి కళ్ళు ఉబ్బిపోయాయి గొంతులో నుండి సన్నగా వెక్కిళ్ళు వినిపిస్తున్నాయి అంత వరకుఏమీ తినక పోవడం వల్ల కడుపు రాయిలాగ అయిపోయి నట్లనిపిస్తోంది

కానీ ఇప్పుడామెకు ఏదీ తినాలని లేదు కనీసం మంచినీళ్ళైనా ముట్టుకో బుద్ధి వెయ్యడం లేదు ఆమె మనసంతా చిన్నారి పాపే నిండిపోయి వుంది ఇదంతా తన అశ్రద్ధ వల్ల తన నిర్లక్ష్యం వల్లే జరిగిందనుకుంటుంటే గుండె పిండినట్లనిపించ సాగింది

అసలు కామాక్షమ్మ ఊర్లో ఉంటే ఇంత అనర్థం జరిగేది కాదు ఆమె మనసు ఒకసారి గతంలోకి తొంగి చూసింది

అవి తనకి పెళ్ళైన కొత్త రోజులు తను అనంత్ జీవిత భాగస్వామిగా ఆ ఇంట్లో అడుగు పెట్టిందో లేదో అనంత్‌కి ప్రమోషన్ రావడం ఆ ఊరు నుండి ట్రాన్స్ఫర్ అవడం జరిగి పోయింది

అనంత్ తండ్రి ఉన్న ఊర్లో పొలాన్ని ఇంటిని

వదిలి, కొడుకు వెంట వెళ్ళేందుకు అంగీకరించక పోవడంతో, ఆయన తనని తీసుకొని ఈ ఊరు వచ్చేసారు

తనకి ఒంటరిగా ఉండాలంటే చచ్చేటంత భయం అందుకే నాలుగు వాటాలు కలిసి ఉన్న ఇంట్లో కాపురం పెట్టారు ఆయన ఆఫీసుకి వెళ్ళి పోయినా, ఒకటి రెండు రోజులు కాంప్ వెళ్ళిపోయినా, తను ధైర్యంగా ఉండగలిగేది

ఈ ఇంటి గలావిడ కామాక్షమ్మ తనని స్వంత బిడ్డలాగ చూసుకునేది ఆయన ఊర్లో లేనప్పుడు, తనకి సహాయంగా, రాత్రి వేళ తన దగ్గరే పడుకునేది

ఈ ఊరు వచ్చిన కొద్ది రోజులకే తను నెల తప్పడం జరిగింది తను నెలతప్పిన దగ్గరనుండి, ఆయన ఎన్నోరకాల పళ్ళు, మందులు తెచ్చి పడేసే వారు పళ్ళ రసం తియ్యడం దగ్గర నుండి, మందులు వేసుకోవడం వరకు, అన్నీ కామాక్షమ్మ గారే చూసుకునే వారు

చిన్నతనంలో తల్లి పోయి, సవతి తల్లి పెంపకంలో ప్రేమ, అభిమానం అంటే ఏమిటో తెలియకుండా పెరిగిన తనకి కామాక్షమ్మని చూస్తుంటే, చచ్చిపోయిన అమ్మ తిరిగి వచ్చిందా అనిపించేది

అందుకే తను ఎనిమిది నెలల వరకు, పురిటికి కన్నవారింటికి వెళ్ళలేదు అసలు తను ఇక్కడే ఆస్పత్రిలో పురుడు పోసుకోవాలనుకుంది కానీ నాన్న బలవంతం మీద అక్కడికి వెళ్ళక తప్పలేదు



నాట్య గణపతి
(చిత్రం బి వెంకటేశ్వరరావు)

నాన్న మనసు బాధ పెట్టడం ఇష్టంలేక, తను అక్కడికి వెళ్ళింది గాని, తను అక్కడ ఏం సుఖపడింది? వెళ్ళిన దగ్గర నుండి, పిన్ని సాదింపులు, తమ్ముడు, చెల్లెళ్ళ నిర్లక్ష్యం, తనని ఎంతో వేదనకి గురి చేసేవి

ఇంత డబ్బు పెట్టి పెళ్ళి చేసాం ఇంకా పురుళ్ళు, పుణ్యాలు అని నానెత్తి మీద కెక్కితే, ఇంక నాకూ, నా పిల్లలకు దారేది? అని పిన్ని, నాన్నదగ్గర విసుక్కునేది

కొంతం కాస్త నోరు తగ్గించవే'అదివింటే బాధ పడుతుంది తొలి పురుడు కన్న వారింట్లో పోసుకోకపోతే, అత్తవారింట్లో పోసు కుంటుందా' అని నాన్న మందలించేవారు.

ఔను లెండి అది మీ కూతురుగా' అన్ని వైభోగాలు దానికే జరగాలి నేను, నా బిడ్డలు అడుక్కు తినాలి అనేది ఉక్రోషంగా'

ఆమాట వినడంతోనే నాన్న పిన్ని చెంప ఛెళ్ళు మనిపించారు చిన్నప్పటి నుండి తనంటే ముద్దు ఎక్కువ నాన్నకి అందుకే తనని ఎవరేమన్నా భరించ లేక పోయేవారు

అప్పటికే పాప పుట్టి నెలరోజులై పోయింది

ఇంకా ఆ ఇంట్లో ఉండి, నాన్నకి, పిన్నికి మధ్య గొడవలు సృష్టించడం ఇష్టం లేక, ఆయన్ని వచ్చి తీసుకు వెళ్ళవలసిందని ఉత్తరం వ్రాసింది

తనని వదలి రెండు నెలలు ఉండడమే ఆయనకెంతో కష్టమై పోయింది తన ఉత్తరం అందడంతోనే రెక్కలు కట్టుకొని వాలారు


పాపకి నామకరణం, బారసాల క్లుప్తంగా జరిపించి, తనని తీసుకొని ఈఊరు వచ్చేసారు


• సేఫ్టీ ప్రెషర్‌వాల్వ్ వలన అధికమైన ఒత్తిడి విడుదల

• సేఫ్టీప్లగ్ వలన హెచ్చైన ఆవిరి వెలువడి

• బేక్‌లైట్ అడుగుప్లేటు అమర్చబడినందువలన షాక్ కొట్టుట మరియు త్రుప్పు పట్టుట వంటివి ఏర్పడకుండ కాపాడును

భారతదేశంలో మొట్టమొదటి ఏకైక
వాటర్ హీటర్ వెలుపల అమర్చబడిన థెర్మోస్టాట్‌తో మీకు అనువైన ఉష్ణోగ్రతగల నీటిని అందిస్తూ



• మౌల్డెడ్ వైర్ హోల్డర్ వున్నందున లూస్‌కనెక్షన్‌లు ఏర్పడుటకు అవకాశం లేదు

అర్థమైన మరియు నిలువరకాలలో 15, 25, 35 మరియు 50 లీటర్ల పరిమాణాలలో మీరెన్నుకొగల వివిధ రంగులలో పొందగలరు.

ఇంతేకాదు ఇన్‌స్టెంట్ గీసర్‌లు 2, 3, 6 మరియు 10లీటర్ల పరిమాణాల్లో పొందగలరు.




సురక్షితంగా స్నానంచేయండి


JOHNSON® వాటర్ హీటర్లు

BLUMAC Blumac Electricals India

ఆంధ్రప్రదేశ్‌కు పంపిణీదార్లు
Mahavir Combines
కాంచన జంగ కాంప్లెక్స్, కింగ్ కోఠి
హైదరాబాదు-500 001
అన్ని ప్రముఖ షాపులలోను లభించును

Parade/BE/8716




పాప బోసి నోటితో బొద్దుగా అందంగా ఉండేది

పాపకి నెల నిండకుండానే తను ఆ ఇంట్లో అడుగుపెట్టింది చిన్న పిల్లకి ఎలా సంరక్షణ చెయ్యాలో తనకి బొత్తిగా తెలియదు

తన అవస్థ గమనించి అన్నీ కామాక్షమ్మ గారే చూసుకునేవారు పాపకి ఒళ్ళు రుద్దటం నీళ్ళు పొయ్యటం అన్నీ ఆవిడే స్వయంగా చేసేవారు

పాపకి మూడు నెలలు నిండిన దగ్గరనుండి ఇక ఆవిడను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక తనే నీళ్లు పోస్తాననేది కానీ ఆమె ఒప్పుకుంటేనా!

అమ్మాయ్! నువ్వింకా చిన్నపిల్లవి దానికి నీళ్ళు ఎలాపొయ్యాలో నీకు తెలియదు ఏ ముక్కులోనో పోశావంటే దాని ప్రాణం ఏమైపోతుంది? అని దెబ్బలాడి మరీ తన చేత నీళ్ళు పొయ్యనిచ్చేది కాదు

పాపకి కామాక్షమ్మ దగ్గర బాగా చేరిక అయ్యింది

పాపకి నెలలు నిండుతున్న కొద్దీ పూర్ణచంద్రుడిలా అందంగా తయారవ సాగింది

కామాక్షమ్మ పాపని వదలి ఒక్కక్షణం ఉండేదికాదు ఆ చుట్టుప్రక్కల వాళ్ళంతా పాపని తీసుకొని వెళ్ళి ఆడించేవారు

తను ఎవరినీ ఏమీ అనేదికాదు ఆ చుట్టు ప్రక్కల ఎవరింట్లోనూ అంత చిన్న పిల్లలు లేక పోవడం వల్ల విజ్జిని అందరూ అపురూపంగా చూసుకునే వారు

ఎవరైనా వచ్చి విజ్జిని తీసుకు వెళ్తానంటే తను కాదన లేక పోయేది ఇంట్లో తన పనికి అడ్డు తగలకుండా ఉంటుందని తనూ విజ్జిని స్వేచ్ఛగా వదిలేసింది విజ్జికి అక్కడున్న నాలుగిళ్ళల్లోనూ బాగా చనువు పెరగడంతో అది తెల్లవారే సరికి ఎవరింటికో ఒకళ్ళింటికి వెళ్ళి పోయేది

కిషోర్ అన్నయ్యగారి పిల్లలు స్వప్న రాజేంద్ర అయితే విజ్జిని ఒక్కనిముషం వదలి ఉండేవారు కాదు ఆ ప్రక్క పోర్షన్‌లో ఉండే పిల్లలు మదన్ రాజీవ్‌కి కూడా విజ్జి అంటే ముద్దే!

అందరూ విజ్జిని బంగారుపాప బంగారుపాప అని పిలుస్తుంటే తను ఎంతో సరదా పడేది తన్కి

# బంగారు పాప

అంత అందమైన అమ్మాయిని ప్రసాదించినందుకు ఆ భగవంతుడికి మనసులోనే కృతజ్ఞతలు తెలుపుకునేది

విజ్జి అందరి దగ్గర చనువుగా తిరుగుతుంటే తను ఆనందించేదే తప్ప అడ్డు చెప్పేది కాదు నిద్రలేచింది మొదలు ఎక్కడెక్కడో ఆటలు ఆడి చీకటి పడేసరికి ఇంటికి వచ్చేసేది అటు వంటిది ఈ రోజు పాప కనబడకుండా పోయిందంటే ఏ దొంగవెధవో వచ్చి పాపని ఎత్తుకు పోయి ఉండాలి దాన్ని కన్నది తనే అయినా ఈ చుట్టు ప్రక్కల వాళ్ళందరికీ అది కంటి పాప అయిపోయింది

అసలు దాని మీద అందరూ అంత ప్రేమ పెంచుకోవడం వల్లే ఆ దేవుడు పాపని తనకి దూరం చేసాడు భగవాన్! నా పాపని నాకు దక్కించు అది మళ్ళీ నా కళ్లముందుంటే నీకు నాతల నీలాలిస్తాను అస్పష్టంగా గొణుక్కుంటూ ఎదురుగా ఉన్న వెంకటేశ్వరుడి పటానికి దణ్ణం పెట్టుకుంది రేవతి

ఇంతలో అనంత్ రావడంతో దిగ్గున లేచింది రేవతి

ఎమండీ! పాప కనిపించిందా! అంది ఆత్రంగా!

లేదు రేవతీ! ఇంతసేపూ ఊరంతా తిరిగి తిరిగి వచ్చాం పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు ఇచ్చాం విజ్జి సంగతి రేపటికి గాని తెలియదు అన్నాడు అనంత్ నిస్త్రాణ గా

అయ్యో! నేనెంత పాపిష్టి దాన్నండీ! నావల్లే పాప మనకి దూరం అయ్యింది అని తల బాదుకొని ఏడ్వసాగింది రేవతి

ఇంతలో వీది తలుపు శబ్దం అవడంతో ఆత్రంగా లేచి వెళ్ళి తలుపు తీసాడు అనంత్!

ఎదురుగా మాదవ్ భుజాల మీద విజ్జి

ఇక ఆనందం పట్టలేక విజ్జీ! మా విజ్జీయేనా! అన్నాడు

ఔనండీ! పొరపాటు జరిగిపోయింది నన్ను మన్నించండి అన్నాడు మాదవ్ విజ్జిని అతడి కందిస్తూ

ఏం జరిగిందండీ! అసలు మా విజ్జి ఇంతసేపు ఎక్కడుంది మేమంతా ఎంత గాబరా పడ్డామనుకున్నారు. ఆఖరికి పోలీసురిపోర్టు కూడా ఇచ్చాం

విజ్జీ సాయంత్రం మా ఇంటి కొచ్చింది అప్పటికే మేము సినిమాకి వెళ్ళడానికి తయారుగా ఉన్నాం విజ్జీని మీ ఇంటి దగ్గర అప్పజెప్దామంటే విజ్జి రానని పేచీ పెట్టింది మా పిల్లలు సుదీర్ రమ్య కూడా ఎన్నాళ్ల బట్టో విజ్జిని సినిమాకు తీసుకు వెళ్ళాలని ఆశపడుతున్నారు

డాడీ! విజ్జిని సినిమాకి తీసుకు వెళ్దాం అంది రమ్య

ఐతే! వాళ్ళమ్మగారికి చెప్పిరండి అని నేను ఆటో పిలవ డానికి వెళ్ళి పోయాను

వాళ్ళు సినిమా హడావిడిలో మీతో చెప్పడం మరచి పోయారట! ఇలా జరుగుతుందనుకో లేదు ఐయామ్ వెరీ సారీ! అన్నాడు మాదవ్!

భర్త చేతిలోంచి పాపని అందుకొని విజ్జీ! నా బంగారు తల్లీ ఇంతసేపూ ఎమై పోయావోనని అలమటించి పోయాను అని పాప బుగ్గలు పుణికి ముద్దుపెట్టుకుంది రేవతి

పాప బిస్కట్లు పాలు తీసుకొని ఇప్పుడే పడుకుంది ఇక నేను వెళ్ళొస్తాను అని మాధవ్ లేచాడు

చూసావా! రేవతీ! విజ్జీ ప్రక్క వీధిలోకి కూడా వెళ్ళిపోయింది అసలు దాన్ని ఇకనుండైనా జాగ్రత్తగా చూసుకో! ఆ మాదవ్‌గారింటికి వెళ్ళింది కాబట్టి సరిపోయింది లేకపోతే ఏమైపోను? అన్నాడు అనంత్!

నాకు ఇంకేం చెప్పకండి ఇక నుండి దాన్ని జాగ్రత్తగా చూసుకుంటాను ఈ రోజు ఎంత గండం గడిచింది అని పాపని మంచం మీద పడుకో బెట్టింది రేవతి □